# Minister of State for External Affairs Smt. MeenakashiLekhi’s visit to Uzbekistan (September 23-26, 2021)

September 26, 2021

# విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షి లేఖి ఉజ్బెకిస్థాన్ పర్యటన (సెప్టెంబర్ 23-26, 2021)

సెప్టెంబర్ 26, 2021

1. విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి (ఎంఓఎస్) శ్రీమతి మీనాక్షి లేఖి, 2021 సెప్టెంబర్ 23-26 తేదీల్లో ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏదైనా మధ్య ఆసియా దేశానికి ఆమె జరిపిన మొట్టమొదటి పర్యటన ఇది.

2. ఉజ్బెకిస్థాన్ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ అబ్దుల్ అజీజ్ కామిలోవ్‌తో ఎంఓఎస్ భేటీ అయ్యారు, ఈ సందర్భంగా ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు బహుళపక్ష సహకారానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను వారు చర్చించారు. 1 బిలియన్ డాలర్ల రుణ సహాయం కింద ఉజ్బెకిస్థాన్‌లో అమలవుతున్న అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ఎంఓఎస్ ఉద్ఘాటించారు. ప్రతిపాదిత ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం కోసం ప్రస్తుతం జరుగుతున్న సంప్రదింపులను సాధ్యమైనంత త్వరగా ముగించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి. ఆఫ్ఘనిస్థాన్‌లో చోటుచేసుకుంటున్న పరిస్థితులపై సన్నిహిత మరియు క్రమం తప్పకుండా సంప్రదింపులను జరపడానికి సంబంధించిన ప్రాధాన్యతపై కూడా ఈ చర్చల్లో దృష్టిసారించారు అలాగే ఆఫ్ఘనిస్థాన్ భూభాగాన్ని ఎలాంటి ఉగ్రవాద కార్యకలాపాలకూ అనుమతించలేదన్న భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ)కు ప్రస్తుతం అధ్యక్షత వహిస్తున్న ఉజ్బెకిస్థాన్‌కు భారత్ తన సంపూర్ణ మద్దతును అందిస్తుందని ఎంఓఎస్ తెలియజేశారు.

3. ఈ పర్యటన సందర్భంగా, ఉజ్బెకిస్థాన్ సాంస్కృతిక శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ ఓజోడ్బెక్ నజర్బెకోవ్‌ను కూడా ఎంఓఎస్ కలుసుకున్నారు. భారత్ మరియు ఉజ్బెకిస్థాన్‌ల మధ్య నెలకొన్న విస్తృతమైన సాంస్కృతిక మరియు నాగరికతపరమైన అనుసంధానం దృష్ట్యా సంస్కృతికి సంబంధించిన విభిన్న విభాగాల్లో సహకారాన్ని మరింత విస్తరించుకోవడంపై వారు ఫలవంతమైన చర్చలు జరిపారు. వీటిలో పురాతత్వ సేకరణలు, సినిమాలు, బౌద్ధ ప్రదేశాల పరిరక్షణ, ఉజ్బెకిస్థాన్‌లోని విభిన్న విశ్వవిద్యాలయాల్లో ‘భారత్ స్టడీ రూమ్స్’ ఏర్పాటు, సాహిత్యపరమైన గ్రంథాల అనువాదం మొదలైన రంగాల్లో సహకారం కూడా ఉంది. ఈ పర్యటన సందర్భంగా 2021-25 వ్యవధికి సంబంధించి సాంస్కృతిక మార్పిడి ప్రోగ్రామ్‌పై ఒప్పందం కుదిరింది. భారత్ నుంచి సినిమా రంగానికి చెందిన 50 మంది ప్రముఖ సభ్యుల బృందం, వచ్చే వారంలో జరిగే తాష్కెంట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొననుంది.

4. ఎంఓఎస్ తన పర్యటన సందర్భంగా అనేక ఉపన్యాస కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో తాష్కెంట్ స్టేట్ న్యాయ విశ్వవిద్యాలయంలో 'భారతీయ ప్రజాస్వామ్య సాంప్రదాయాలు' అనే అంశంపై ఉపన్యాసం, అలాగే 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్'లో భాగంగా 'భారత్-ఉజ్బెకిస్థాన్ సంబంధాలు – వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం' అనే అంశంపై బుఖారా స్టేట్ విశ్వవిద్యాలయంలో ప్రసంగం ఉన్నాయి. తాష్కెంట్ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓరియెంటల్ స్టడీస్ ఇంకా ఇతర సంస్థల నుంచి ప్రముఖ ఇండోలాజిస్టులను ఆమె కలుసుకున్నారు అలాగే ఉజ్బెకిస్థాన్‌లో భారత్ అధ్యయనాలు ఇంకా తత్వా శాస్త్రాన్ని మరింత ప్రోత్సహించడానికి గల మార్గాలపై వారితో చర్చించారు.

5. తాష్కెంట్‌లోని భారతీయ కమ్యూనిటీ సభ్యులు అలాగే సమార్కండ్ స్టేట్ మెడికల్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన భారతీయ విద్యార్థులతో కూడా ఎంఓఎస్ సంభాషించారు. ఉజ్బెకిస్థాన్‌తో సహా ఇతర దేశాలతో భారత్ సంబంధాలను బలోపేతం చేయడంలో విదేశాల్లోని ప్రవాసీ భారతీయులు చేస్తున్న సానుకూల తోడ్పాటును ఆమె ప్రధానంగా పేర్కొన్నారు. 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' వేడుకల్లో చురుగ్గా పాలుపంచుకోవాల్సిందిగా భారతీయ కమ్యూనిటీని ప్రోత్సహించారు.

6. తరచుగా రాజకీయ పర్యటనల ద్వారా ఉజ్బెకిస్థాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యానికి అలాగే ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను మరింత సుస్థిరం చేసుకోవడానికి ఈ పర్యటన మరింతగా దోహదం చేసింది.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 26, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.